జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం, ఏప్రిల్ 03 2024 పేజీలు : 08



# వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**వేసవికాలంలో జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి**

**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**కరీంనగర్ /జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి) :** ప్రస్తుతం ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని మోతేవాడ, తిప్పన్నపేట పట్టణ ప్రాథమిక కేంద్రాలలో జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య అధికారి సంబంధించిన అధికారులు ఎండ దెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తల సూచించే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్

మిగతా 2లో..

# అస్తవ్యస్తంగా ఆరోగ్య కేంద్రం

- రాయికల్ ఆసుపత్రిలో సమస్యల తిష్ట
- పారిశుద్ధ్య లోపంతో రోగుల ఇబ్బందులు
- దవాఖానలో నీటి వసతి లేక ఇక్కట్లు
- పట్టించుకోని పాలకులు.. ఇబ్బందుల్లో ప్రజలు




**రాయికల్, ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి) :** ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకునే అంత స్తోమత లేని ఎంతోమంది నిరుపేద ప్రజలు సాధారణంగా ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తుంటారు. కానీ సదరు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు అవసరమైన సౌకర్యాలు అంతంతమాత్రంగానే ఉండడంతో సరైన వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా పారిశుద్ధ్య సమస్య, అపరిశుభ్రత కారణంగా ఆసుపత్రిలో

మిగతా 2లో..



# అప్రమత్తంగా ఉండాలి

**పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- వేసవి కాలంలో జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి
- జన సంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి
- క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందికి పనివేళలో అవసరమైన మార్పులు
- ఎండ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించాలి

**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ -02:** ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోనీ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఎండదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, ఎండలో బయట తిరగవద్దని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి

మిగతా 2లో..



# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలి

**పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్**

**మంథని,ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా రైతులు పాటించాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మంథని ఏఎంసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని

మిగతా 2లో..

# వ్యక్తి దారుణ హత్య



**వేములవాడ, ఏప్రిల్ 2, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణం భగవంతరావు నగర్ లో ఓ వ్యక్తిని అత్యంత దారుణంగా హత్య చేయడం మంగళవారం సంచలనంగా మారింది. పోలీసుల కథనం ప్రకారం కొండాపూర్ గ్రామానికి చెందిన మృతుడు సిర్రం మహేష్(46) గత కొద్ది రోజులుగా నివాసం ఉంటూ కూలీ పనులు చేస్తున్నాడు. రాత్రి స్నేహితులతో కలిసి మద్యం తాగారు. మద్యం మత్తులో జరిగిన గొడువలో మహేష్ ను బండ రాయితో విచక్షణ రహితంగా బాదడంతో మృతి

మిగతా 2లో..



# అస్తవ్యస్తంగా ఆరోగ్య కేంద్రం

(మొదటిపేజీ తరువాయి)
అవస్థలు పడుతున్నారు. రాయికల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పలు సమస్యల కారణంగా అక్కడికి వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నారు.

**పారిశుద్ధ్య లోపంతో రోగుల ఇబ్బందులు**

రాయికల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ప్రధానంగా అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. ఆస్పత్రిలో పారిశుద్ధ్య పనులను నిరంతరం చేపట్టేందుకు అవసరమైన సిబ్బంది లేకపోవడంతో ఆస్పత్రి ఆవరణతోపాటు బాత్రూంల్లో సైతం దుర్గంధం వెదజల్లుతోంది. నిబంధనల ప్రకారం ఆసుపత్రిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయడానికి అవసరమైన సిబ్బందిని నియమించాల్సి ఉన్నప్పటికీ స్థానిక పాలకులు, ఉన్నతాధికారులు అవేమీ పట్టించుకోవడం లేదు. దీంతో ఆసుపత్రిలో పారిశుద్ధ్య పనులు చేపట్టే వారే లేకపోవడంతో ఇక్కడ మొత్తం అపరిశుభ్రత వాతావరణం నెలకొంటుంది. చికిత్స నిమిత్తం ఇక్కడికి వచ్చే ప్రజలకు వైద్యం అందడం ఏమోగానీ పారిశుద్ధ్యం కారణంగా అసౌకర్యానికి గురవుతున్నట్లు తెలుస్తోంది. అత్యవసర సమయంలో బాత్రూమ్ కి వెళ్లాల్సి వస్తే అక్కడ నెలకొన్న అపరిశుభ్రత కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం మూత్ర విసర్జన చేయడానికి కూడా సౌకర్యంగా లేదని అక్కడికి వచ్చే ఆరోపిస్తున్నారు.

**దవాఖానలో నీటి వసతి లేక ఇక్కట్లు**

ఆరోగ్య కేంద్రంలో అపరిశుభ్రతతో పాటు నీటి సౌకర్యం కూడా లేకపోవడం దురదృష్టకరం. ఇక్కడికి వచ్చే ప్రజలకు మంచినీటితోపాటు ఇతర అవసరాలు తీర్చుకోవడానికి సరైన నీటి సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర సమయంలో బయటికి వెళ్లాలంటే నీరు లేకపోవడంతో ఎక్కడికి వెళ్ళలేని పరిస్థితి నెలకొన్నది. తాగునీరు సైతం అంతంత మాత్రమే ఉండడంతో ప్రస్తుత వేసవి కాలంలో ప్రజలు మంచినీటి కోసం మరింత ఇబ్బందులు పడే అవకాశాలు ఉన్నాయి. ఆస్పత్రి ఆవరణలో బోరుబావి ఉన్నప్పటికీ సరైన విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో అది తాత్కాలికంగా పనిచేయడం లేదని అక్కడికి వచ్చే ప్రజలు చెబుతున్నారు.

**పట్టించుకోని పాలకులు.. ఇబ్బందుల్లో ప్రజలు**

గత కొన్ని రోజులుగా రాయికల్ ఆరోగ్య కేంద్రంలో కొన్ని సమస్యలు తీష్ట వేసినప్పటికీ వాటిని పరిష్కరించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. వైద్యం కూడా అంతంత మాత్రమే అందడంతో ఆసుపత్రికి ప్రజలు రావడానికి సైతం ఇష్టపడడం లేదని తెలుస్తోంది. అత్యవసర సమయంలో ఇక్కడి ప్రజలకు రాయికల్ ఆరోగ్య కేంద్రమే దిక్కైనప్పటికీ ఇక్కడ నెలకొన్న సమస్యల కారణంగా అక్కడికి వెళ్లడానికి ప్రజలు ముందుకు రావడం లేదన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా పాలకులు, సమంత శాఖ ఉన్నతాధికారులు స్పందించి రాయికల్ ఆరోగ్య కేంద్రంలో అవసరమైన వసతులు కల్పించి మెరుగైన వైద్య సదుపాయం అందించేలా చూడాలని కోరుతున్నారు.

**సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా**
**- డాక్టర్ రవి, ఆరోగ్య కేంద్రం, రాయికల్**



రాయికల్ ఆరోగ్య కేంద్రంలో చిన్న చిన్న సమస్యలు ఉన్నది వాస్తవమే. అయితే వాటిని పరిష్కరించడానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాము. త్వరలోనే ఈ సమస్యలను పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాము. తాత్కాలికంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటాము. ఇక్కడికి వచ్చే ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేస్తాను.

**సరైన వసతులు కల్పించాలి**
**- అన్నవేని వేణు, బీజేపీ మండల అధ్యక్షుడు, రాయికల్**



రాయికల్ ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అనుగుణంగా వసతులను కల్పించడానికి పాలకులు ముందుకు రావాలి. ఎన్నో రోజులుగా ఇక్కడ సమస్యలు ఉన్నప్పటికీ ఉన్నతాధికారులు సైతం పట్టించుకోవడం లేదు. ఇక్కడికి వచ్చే ప్రజలు సమస్యల కారణంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వాటిని దృష్టిలో ఉంచుకొని సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

## వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలి



మొదటిపేజీ తరువాయి..
యాస్మిన్ భాష మాట్లాడుతూ ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎండల్లో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని అన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల మధ్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు తెలిపారు. ఎండాకాలంలో నిలిపి ఉన్న వాహనాలలో పిల్లలు, పెంపుడు జంతువులను వదలవద్దని, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు వాటిని నివారించాలని, ఎండలలో పనిచేయవద్దని ఆల్కహాల్, టీ, కాఫీ, స్వీట్స్, చల్లని డ్రింక్స్ తీసుకోవద్దని, చెప్పులు లేకుండా బయట నడవవద్దని అన్నారు. అలాగే చిన్నారులు, వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతి రోజు సరిపడ నీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు లేదా టోపిని దరించాలని, ద్విచక్రవాహనాలపై సుదూర ప్రయాణాలు చేయకూడదని, సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటీతో పాటు ఓఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడుకోవచ్చన్నారు. చర్మంపై ఎర్రటి దద్దుర్లు, చర్మం పొడిబారడం లాంటివి చర్మంపై వస్తున్న మార్పులను గమనించాలని, అధిక శరీర ఉష్ణోగ్రత, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ ఆసుపత్రులలో సంప్రదించి లేదా 108 కు ఫోన్ చేసి చికిత్స, అవసరమైన మందులు పొందాలని, అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఈ వేసవి కాలంలో జాగ్రత్తలు పాటిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి, సంబంధిత అధికారులు, ఎమ్మార్వోలు, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎండ దెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి..
రాకూడదని, మధ్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల మధ్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని అన్నారు. చిన్నారులు, వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతి రోజు సరిపడ నీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు లేదా టోపిని దరించాలని, ద్విచక్రవాహనాల పై సుదూర ప్రయాణాలు చేయకూడదని,సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటీతో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడుకోవచ్చన్నారు. ఎండ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామాలలో, పట్టణ వార్డులలో ఏర్పాటు చేసిన వాట్సప్ గ్రూపులలో ప్రచారం చేయాలని, ప్రతి మూడు రోజులకు ఒకసారి ఎండ దెబ్బ సంబంధించిన సమాచారాన్ని పోస్ట్ చేయాలని , ప్రతిరోజు చెత్త సేకరణ సమయంలో ప్రచారం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. వేసవికాలం దృష్ట్యా మన జిల్లాకు సరిపడ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని, క్షేత్రస్థాయిలో పనిచేసే ఆశా వర్కర్లు, ఇతర సిబ్బంది వద్ద అవసరమైనమెర ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఎప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. జిల్లావ్యాప్తంగా జన సంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో వెంటనే చలి వేంద్రాలను ఏర్పాటు చేయాలని, రైల్వే స్టేషన్, బస్ స్టాప్ , మార్కెట్లు తహసిల్దార్ కార్యాలయం ,ఎంపీడీవో కార్యాలయం, మండల పంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ కార్యాలయా లలో చలి వేంద్రాలను



ఏర్పాటు చేసి, మంచినీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అధికంగా ఎండదెబ్బ తగిలే అవకాశం ఉన్న వర్గాలను గుర్తించాలని, వారి పని వేళలలో అవసరమైన మార్పులు చేయాలని, ఉపాధి హామీ పనుల నిర్వహణకు సంబంధించి జాగ్రత్తలు తీసుకోవాలని , జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి పారిశుధ్య కార్మికుడికి తప్పనిసరిగా స్టీల్ థర్మాస్ వాటర్ బాటిల్ అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. చర్మం పై ఎర్రటి దద్దుర్లు, చర్మం పొడిబారడం లాంటివి చర్మం పై వస్తున్న మార్పులను గమనించాలని, అధిక శరీర ఉష్ణోగ్రత, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే సమీప ఆసుపత్రులలో సంప్రదించి లేదా 108 కు ఫోన్ చేసి అవసరమైన చికిత్స,మందులు పొందాలని అన్నారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఈ వేసవికాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డీ. మాధవి, జిల్లా పంచాయతీ అధికారి ఆశలత, డిఆర్డిఓ రవీందర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఎంపీడీవోలు, మహిళా సంఘాలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలి

మొదటిపేజీ తరువాయి..
మంగళవారం పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ పెద్దపల్లి జిల్లా సహకార అధికారి శ్రీమాలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు కావాల్సిన ఎలక్ట్రానిక్ కాంటాలు, ప్యాడీ క్లీనర్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచామని తెలిపారు. రైతులు శుభ్రమైన వరి ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమగు తాగునీరు, చలువ పందిర్లు, తదితర మౌళిక సదుపాయాలను కల్పించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. పెద్దపల్లి జిల్లా సహకార అధికారి శ్రీమాల మాట్లాడుతూ, రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటను దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ కు రూ.2203, సాధారణ రకానికి రూ.2183 సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంథని ఏఎంసికి వచ్చిన పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, డిఎం శ్రీకాంత్, తహశీల్దార్ రాజయ్యలను సహకార సంఘం కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, ఏఎంసి సెక్రటరీ సతీష్ లు శాలువాతో సత్కరించినారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీకాంత్, ఆర్ఐ రాజిరెడ్డి, సివిల్ సప్లయి డిటి రాజేంద్రప్రసాద్, ఫుడ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్చార్జీ మీనాఠాకూర్, ఏఈఓలు శివకుమార్, మాళవిక, సంఘ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన రెవెన్యూ అధికారి రాజేందర్ కు ఘన వీడ్కోలు

కరీంనగర్/జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి) : రెవెన్యూ శాఖలో నిజామాబాద్ జిల్లా డివిజనల్ పరిపాలన అధికారిగా పనిచేసి పదవీ విరమణ పొందిన మాదేశి రాజేందర్ ను ఉద్యోగులతో పాటు కుటుంబ సభ్యులు మంగళవారం జగిత్యాలలో ఘనంగా సన్మానించారు. జగిత్యాలతో రాజేందర్ కు ఉద్యోగ పరంగా, కుటుంబ పరంగా సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. మార్చి 30న రాజేందర్ పదవీ విరమణ పొందగా జగిత్యాలలో మంగళవారం రాజేందర్ – సరస్వతి దంపతులను ఉద్యోగులు, కుటుంబ సభ్యులు శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. రాజేందర్ ఉద్యోగంలో చేరినప్పటినుండి అంకితభావంతో విధులు నిర్వర్తించి, పై అధికారుల ప్రశంశలు పొందారని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, కుటుంబ సభ్యులు సమీరా, అమర్, మాదేశి శిరీషా,అశోక్, మురళి, మహేందర్, కేశవ్, మాదేశి శశికళ, ఆరాధ్య, శ్రీ మహాలక్ష్మి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న ఏఐసీసీ సెక్రటరీ

వేములవాడ, ఏప్రిల్ 2, (ప్రజాజ్యోతి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని మంగళవారం ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ మహబూబునగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్ల వంశీచందర్ రెడ్డి స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ చోటు ఉదారత

సిరిసిల్ల, ఏప్రిల్ 2, (ప్రజాజ్యోతి): ఇందిరమ్మకాలనీ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మంగళపల్లి మల్లీశ్వరి – పోశెట్టి కూతురి వివాహానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం మధుకర్ (చోటు) మంగళవారం తన వంతు సాయంగా 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా గడ్డం మధుకర్ కి వధువు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, శ్రీరాం నరేష్, దూస మహేందర్, రచమల్ల సుదర్శన్, బండారి కిషన్, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వ్యక్తి దారుణ హత్య

(మొదటిపేజీ తరువాయి)
చెందాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో డీఎస్పీ ఆధ్వర్యం పోలీసులు ఘటనాస్థలంలో పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య లక్ష్మి ఉన్నారు.



### అత్యవసర సమయంలో
## రక్తదానం చేసి ఆదుకున్న యువకుడు



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 02 ( ప్రజా జ్యోతి) : మల్లాపూర్ మండల్ సంగేం శ్రీరాంపూర్ కు చెందిన సత్యంరెడ్డి అనే వ్యక్తి అనారోగ్యంతో పట్టణంలోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం ఉండడంతో మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు ఆగ సురేష్, బ్లడ్ డోనార్ ఎనుగందుల ఉదయ్ కుమార్ లకు ఇట్టి విషయాన్ని తెలుపగా మెట్‌పల్లి పట్టణం లోని రేగుంటకు చెందిన సంజయ్ కుమార్ అనే యువకుడికి విషయాన్ని తెలుపడం తో స్పందించి రక్తదానంచేశారు.అత్యవసర సమయంలో రక్త దానం చేసిన సంజయ్ కుమార్ ను సత్యం రెడ్డి బంధువులు ఈ సందర్భంగా అభినందించారు.

## కాంగ్రెస్ లో చేరిన యువ న్యాయవాది శివకృష్ణ



సుల్తానాబాద్ ఏప్రిల్ 2( ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ పట్టణానికి చెందిన యువ న్యాయవాది ఆవుల శివకృష్ణ మంగళ వారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా శివకృష్ణ కు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మినుపాల ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, ధన్నాయక్ దామోదర్ రావు, న్యాయవాదులు వోడ్నాల రవీందర్, ఆకారపు సరోత్తం రెడ్డి, దూడం ఆంజనేయులు, సామల రాజేంద్రప్రసాద్, ఆవుల శివకృష్ణ, వడ్లకొండ రవి కిరణ్, మల్యాల కరుణాకర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను కలిసిన న్యాయవాదులు

సుల్తానాబాద్ ఏప్రిల్ 2( ప్రజా జ్యోతి) ఇటీవల సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక కావడంతో అధ్యక్షుడు పడాల శ్రీరాములు ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు మంగళవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు పుష్పగుచ్చం అందించి మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీరాములు సుల్తానాబాద్ కోర్టు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వోడ్నాల రవీందర్, ఆకారపు సరోత్తం రెడ్డి, దూడం ఆంజనేయులు, సామల రాజేంద్రప్రసాద్, ఆవుల శివకృష్ణ, వడ్లకొండ రవి కిరణ్, మల్యాల కరుణాకర్ పాల్గొన్నారు.



# సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలి

**అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మంథని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్**





పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి), ఏప్రిల్ – 02:– జిల్లాలో రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధర పై సకాలంలో కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళ వారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మంథని మండలంలో పర్యటించి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, యాసంగి 2023–24 సీజన్ కు సంబంధించి మద్దతు ధర ప్రకారం ధాన్యం కొనుగోలు జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. రైతులు తమ పంటకు మద్దతు ధర సాధించడానికి నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ధాన్యాన్ని బాగా ఆరబెట్టి చెత్త, తాలు, మట్టి పెడలు, రాళ్లు లేకుండా శుభ్రపరచాలని అన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కొనుగోలు కేంద్రాలకు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పంట తీసుకొని రావాలని అదనపు కలెక్టర్ కోరారు. ధాన్యం విక్రయించే సమయంలో రైతులు తమ ఫోన్ నెంబర్ ను ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతాకు లింక్ చేసి తీసుకుని రావాలని, ధాన్యం విక్రయించే సమయంలో ఓటిపి కోసం సెల్ ఫోన్ తీసుకుని రావాలని , ఆధార్ కార్డు , పట్టాదార్ పాస్ పుస్తకం బ్యాంక్ ఖాతా పుస్తకం తమ వెంట తీసుకుని రావాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలో అవసరమైన మౌళిక వసతులను సరి చూసుకొని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు నిమిత్తం అవసరమైన వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొని, సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు కేటాయించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ మంథని ఎం.ఎల్.ఎస్ పాయింట్ ను సందర్శించి, రేషన్ షాపులకు పంపిణీ చేయాల్సిన రైస్ నిలువలు,వాటి రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలని, గోదాం నిర్వహణకు సంబంధించి మరమ్మత్తులు, జాగ్రత్తలు ఏమైనా ఉంటే వెంటనే పూర్తి చేసుకోవాలని సందర్శించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ ఎమ్.శ్రీకాంత్, జిల్లా సహకార అధికారి శ్రీ మాల, వ్యవసాయ, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు సొంత ఇంటి పథకం అమలు చేయాలి

**జేబీసీసీ సభ్యులు నరసింహారావు**




గోదావరిఖని, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి) సింగరేణి యాజమాన్యం కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి జే బి సి సి ఐ సభ్యులు మంద నరసింహారావు డిమాండ్ చేశారు. సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని శ్రామిక భవన్ లో యూనియన్ ఆర్జీవన్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంద నరసింహారావు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం 70.02 మిలియన్ టన్నుల సాధనకు కృషి చేసిన కార్మికులకు, అధికారులకు కాంట్రాక్టు కార్మికులకు అభినందనలు తెలిపారు ఆ. గతంలో ఉత్పత్తి మాసాలలో ప్రత్యేక ప్రోత్సాహక బహుమతిని ప్రకటించే యాజమాన్యం కోవిడ్ సమయం నుండి ప్రోత్సాహక బహుమతులను ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికులు ఎక్కడ కూడా నిరాశకు గురికాకుండా లక్ష్య చేదనలో సమిష్టిగా కష్టపడుతూ సంస్థను ముందుకు తీసుకు వెళ్తున్నారని తెలిపారు. లక్ష్య సాధనకు తీపి గుర్తుగా కార్మికులందరికీ సొంత ఇల్లు అమలు చేసి 250 గజాల స్థలం కేటాయించి ఇల్లు నిర్మించుకోవడానికి 30 లక్షల వడ్డీ లేని ఋణం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.కార్మికుల పిల్లలకు సీబీఎస్ఈ సిలబస్ స్కూల్స్ ప్రారంభించాలని సిఐటియు డిమాండ్ మేరకు సింగరేణి యాజమాన్యం సీబీఎస్ఈ స్కూల్స్ ప్రారంభించడానికి సర్కులర్ ద్వారా కార్మికుల అభిప్రాయాలను కోరడం అభినందనీయమన్నారు.కారుణ్య నియామకాల ద్వారా సింగరేణిలో యువ కార్మికుల సంఖ్య పెరుగుతున్నందున తక్షణమే ఈ సంవత్సరం నుంచే వారి పిల్లల చదువుల కోసం ఇప్పుడున్న సింగరేణి పాఠశాలలను ఆధునికరించి సిబిఎస్ఈ స్కూల్స్ ప్రారంభించాలని కోరారు.సింగరేణి రిక్రూట్మెంట్లలో ఇంటర్నల్, ఎక్స్టర్నల్ పోస్టుల పరీక్ష నిర్వహణలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా ఉండాలని, సింగరేణి పేరు ప్రతిష్టలు నిలబెట్టాలని, పరీక్ష పేపర్లు తెలుగు, ఇంగ్లీషు భాష లలో ఇవ్వాలని, ప్రశ్నాపత్రం సబ్జెక్ట్స్ ప్రిపరేషన్ కావాలో కార్మికులందరికీ ముందుగానే తెలియజేయాలని హాల్ టికెట్స్ నెల ముందుగానే కార్మికులకు అందించాలని డిమాండ్ చేశారు.పూర్తిస్థాయిలో సింగరేణి హాస్పిటల్స్ ఆధునికరించి స్పెషలిస్టు డాక్టర్లను నియమించాలని, నాణ్యమైన మందులు వ్యాధి నిర్ధారణ చేసే అధునాతనమైన మిషనరీస్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.యూనియన్ నాయకులు ఆరేపల్లి రాజమౌళి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అర్జీ1 కార్యదర్శి మండే శ్రీనివాస్, అసరి మహేష్, తోట నరహరి రావు, మామిడాల శ్రీహరి, సానం రవి, నంది నారాయణ, శ్రీనివాస్, జంగాపల్లి మల్లేష్, జి సాయి కృష్ణ, సుమన్ కుమార్, రాజేంద్రప్రసాద్, నవీన్ కుమార్, జలగం సత్యనారాయణరావు పాల్గొన్నారు.

## మత్స్య శాఖ జిల్లా డైరెక్టర్ క్రాంతి కుమార్ కు ఘన సన్మానం

**సన్మానించిన బోయిన్ పేట్ ముదిరాజ్ సంఘం నాయకులు**



మంథని, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి) ఇటీవల పెద్దపల్లి జిల్లా కేంద్రంలో డిప్యూటీ రిజిస్టర్ బి. రామ్మోహన్ ఎన్నికల అధికారి సమక్షంలో జరిగిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పెద్దపల్లి జిల్లా బాడీ ఎన్నికల్లో జిల్లా డైరెక్టర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన పోతరవేని క్రాంతి కుమార్ ను మంగళ వారం మంథని మున్సిపల్ బోయిన్ పేట్ కు చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు ఘనంగా ఈ సందర్భంగా జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి కుమార్ మాట్లాడుతూ మత్స్య కార్మికుల సమస్యల పరిష్కారాలకు మత్స్య శాఖ సహకార సంఘాల అభివృద్ధి కి ఎల్లవేళలా నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అలాగే గత టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి యేడాది చాలా ఆలస్యంగా నాసిరకం చేప పిల్లల పంపిణీ చేసేది అందువల్ల జూలై లో వేయాల్సిన చేప పిల్లలు అక్టోబర్ నవంబర్ లో చెరువులో వేయడం వలన చేప పిల్లల ఎదుగుదల లేక మత్స్య కారులు చాలా నష్టపోయేవారని అన్నారు. ఇప్పుడు కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్య కారుల గురించి అలోచించి తగిన సమయంలో నగదు రూపేణ అందిస్తే మత్స్యకారులకు ఉపయోగదాయకంగా ఉంటుందని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పోతరవేని లక్ష్మిరాజం, సబ్బని సమ్మయ్య,పోలు కనక రాజు,కుంట బద్రి,పోలు శివ,గుండా రాజు,బొజ్జ శ్రీను,బయ్య లింగయ్య, సబ్బని శంకర్ మరియు ముదిరాజ్ కులస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పలు గ్రామాల్లో పోలీసుల కవాతు

మంథని రూరల్, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) : ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలకు మేమున్నామని భరోసా ఇచ్చేందుకు పోలీసులు కవాతు నిర్వహిస్తున్నట్లు మంథని ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. మంథని మండలం ఖానాపూర్, ధర్మారం, గుంజపడుగు గ్రామాల్లో సోమవారం రాత్రి కేంద్ర బలగాలతో కలిసి స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినిగించుకోవచ్చని ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరించే వారిపై చర్యలు తప్పవని సందేశం ఇచ్చేందుకు కవాతు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంథని ఎస్సై లు వెంకటకృష్ణ, రాణి, రామగిరి ఎస్సై సందీప్, పోలీస్ సిబ్బంది, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ బిక్షేశ్వర ఆలయంలో ముగిసిన ఎక్కాహం

**అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు**

మంథని, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి) మంథని పట్టణంలోని తమ్మిచేరు కట్ట వీధిలో గల శ్రీ బిక్షేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం ఎక్కహం కార్యక్రమం ఘనంగా ముగిసింది. మంగళవారం ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన ఎక్కహం ( భజన ) కార్యక్రమం మంగళవారం ఉదయం ఎనిమిది గంటలకు ముగిసింది. 24 గంటల పాటు నిరవధికంగా జరిగిన ఈ భజన కార్యక్రమంలో మంథని పట్టణంలోని అన్ని వాడలకు చెందిన భక్తులు పాలీల వారిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దక్షిణ భారతదేశంలోనే పశ్చిమ ముఖ ద్వారం కలిగిన ఏకైక దేవాలయం మంథనిలో ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంది. మంథనిలో ఎంతో ప్రాము ఖ్యత కలిగిన ఈ దేవాలయంలో ప్రతినిత్యం వందలాది మంది భక్తులు అభిషేకం చేయించుకుంటున్నడం విశేషం. బుధవా రం ఈ ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశా రు. ఈ కార్యక్రమంలో విశేషంగా భక్తులు పాల్గొన్నారు. పాల్గు న మాసంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఎంతో శ్రేయస్కారమని కార్యక్రమ నిర్వాహకులు కొత్త శ్రీనివాస్, ఒల్లాల విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలోని శివలింగాన్ని ఆలయ పూజారి పల్లి సంజీవ్, ఆల య కమిటీ అధ్యక్షుడు మహావాది శివలు అందంగా అలంకరించారు.

## జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడికి సన్మానం



మంథని,ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి) ఇటీవల పెద్దపల్లి జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా అధ్యక్షులుగా నియమితులైన కొలిపాక నర్సయ్య ముదిరాజ్ ను జిల్లా ఉపాధ్యక్షులు సారయ్యను కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ముదిరాజ్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు విరబోయిన రాజేందర్ ,సాదుల కృష్ణ ,సాదుల సదానందం, సాదుల మల్లేష్ , సాదుల శివ తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం అభినందనీయం

**సింగరేణి ఆర్ జీవన్ జీఎం శ్రీనివాస్**



గోదావరిఖని, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)2023-24 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తిని సాధించిన జీడికే ఓసీపీ 5 కార్మికులను రామగుండం ఏరియా 1 జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ అభినందించారు. సోమవారం ఓసిపి 5 లో జరిగిన కార్యక్రమానికి ఆయన హాజరై అధికారులను సూపర్వైజర్లను ,కార్మికులను కలిశారు.ఈ సందర్భంగా ఓసీపీ 5 అధికారులు కార్మికులు జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కు శాలువా కప్పి సత్కరించారు. పూలే బోకే అందజేశారు.అనంతరం జిఎం మాట్లాడుతూ ఓసీపీ 5 లో నిర్దేశించిన 30 లక్షల టన్నుల ఉత్పత్తికి గాను 35 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా అధిక ఉత్పత్తి సాధనలో కృషి చేసిన ఆరుగురికి క్యాష్ అవార్డు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కే. చంద్రశేఖర్ , సి ఎం ఓ ఏ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ పొనుగోటి శ్రీనివాస్, డి జి ఎం రామస్వామి , ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎన్ వి రావు , కాలిరీ మేనేజర్ అనిల్ గాబలే , గుర్తింపు సంఘం ఏ ఐ టి యూ సి బ్రాంచ్ సెక్రటరీఅరెల్లి పోశం , ఏరియా వైస్ ప్రెసిడెంట్ మదన మహేష్ , ఓ సి 5పిట్ సెక్రటరీ గుర్రం ప్రభుదాస్ పాల్గొన్నారు.

# రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి**
**బిఆర్ఎస్ వై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**
**రావుల రాజలింగారెడ్డి**



హుజూరాబాద్ / ప్రజాజ్యోతి : రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, ఆరుగాలం కష్టపడి పండించిన వంటకు ఆశించిన స్థాయిలో గిట్టుబాటు ధర లభించడం లేదని, కొన్ని చోట్ల సరైన సమయంలో సాగు నీరు విడుదల చేయకపోవడంతో పంటలు ఎండిపోయాయని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని టీఆర్ఎస్ వై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల రాజలింగారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన హుజూరాబాద్ లో విలేకరులతో మాట్లాడుతూ...ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంట నష్టం జరిగిందని అన్నారు. పంట నష్టం అంచనా వేసి ఎకరాకు రూ. 10 వేలు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇంతవరకు పరిహారం అందలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పరిహారం అందించి రైతులకు ఉపశమనం కలిగించాలని డిమాండ్ చేశారు. ఒక్కో ఎకరాకు రైతులు రూ.20 నుండి రూ.30 వేల వరకు పెట్టుబడి ఖర్చులవుతున్నాయని, ప్రభుత్వం ప్రకటించిన రూ.10 వేల పరిహారం రైతులకు ఏమాత్రం సరిపోదన్నారు. కావున పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని కోరారు. యాసంగి సీజన్ వడ్ల కొనుగోళ్లు ప్రారంభమైనందున తక్షణమే పూర్తి స్థాయిలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతోపాటు క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇతర పంటలకు సైతం బోనస్ అందించాలని కోరారు. ప్రతి ఏటా తాలు, తేమ, తరుగు పేరుతో క్వింటాలుకు 4 నుండి 6 కిలోల చొప్పున రైతులు నష్టపోతున్నారని, మిల్లర్లతో సంబంధం లేకుండా వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ఇచ్చిన మాట ప్రకారం కొనుగోళ్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని రాజా లింగారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ రైతు భరోసా కింద రైతులతోపాటు కౌలు రైతులుకు ఎకరాకు రూ.15 వేలు, భూమి లేని వ్యవసాయ కూలీలలకు రూ.12 వేలు ఇవ్వాలని, రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని, మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్నీ వ్యవసాయ పంటలకు అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు కమిషన్ ను ఏర్పాటు చేయాలని, సమగ్ర పంటల బీమాను అమలు చేసి రైతులతోపాటు రైతు కూలీలు, భూమిలేని రైతులకు సైతం బీమా పథకాన్ని వర్తింపజేయాలన్నారు. కొత్త సాగు విధానంతోపాటు పంటల సమగ్ర ప్రణాళికను విడుదల చేయాలని, ఈ అంశాలను జిల్లా కలెక్టర్, ముఖ్యమంత్రిల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే అమలయ్యేలా చూసి, కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని లింగారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కే సమ్మయ్య, పి సదానందం, రవి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖని లో ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో సిఎమ్ దిష్టి బొమ్మ దహనం



గోదావరిఖని, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి) పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మాదిగలను మోసం చేసిందని ఎమ్మార్పీఎస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. నిరసనగా మంగళవారం గోదావరిఖని లో ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కార్గే ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి కల్వల శరత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జనాభా లెక్కలలో మాదిగలు లేకుండా చేస్తుందని ఆరోపించారు.13% ఉన్న మాదిగలకు 1 ఎంపీ సిటు కూడా ఇవ్వకుండామోసం చేసిందని విమర్శించారు. బుధవారం నుంచి నుండి నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాలు ఉంటే ఒక్క సీటు కూడ మాదిగలకు కేటాయించక పోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ పూర్తిగ మాలల పార్టీ గ మారిందని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కర్కే తన మాల కులస్తులకే ఎంపీ సీట్లు కేటాయిస్తున్నారని ఆక్షేపించారు.రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పూర్తిగా మాలల చేతుల్లో బంది అయ్యాడన్నారు. మాదిగల జనాభా 75% ఉన్న ఒక్క ఎంపీ సీటు ఇవ్వకుండా మాదిగలను అణిచివేతకు గురి చేస్తున్న సీఎం కుటుంబ పాలనను ప్రోత్సహిస్తూ వస్తున్నాడని మండి పడ్డారు.ఒక కుటుంబానికి ఇప్పటికే రెండు ఎమ్మెల్యే పదవులు ఉన్నప్పటికీ మళ్లీ అదే కుటుంబానికి ఎంపీ టికెట్ ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.రానున్న ఎన్నికల్లో తమకు ప్రాధాన్యం ఇవ్వని పార్టీకి ఓటు వేయవద్దని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.పి రాష్ట్ర నాయకులు మంతెన సామిల్,జిల్లా అధ్యక్షులు మంతని చందు ,నాయకులు మడిపల్లి దశరథం ,బచ్చల రజనీకాంత్,పొట్ల రమేష్ ,కాసిపేట రాజయ్య, కేసారం నరేష్,మంతెన చిరంజీవి, చంద్రశేఖర్పా ల్గొన్నారు.

# సమాజంలో మీడియా పాత్ర అనిర్వచనీయం

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి**





రాయికల్, ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి) : ప్రజా సమస్యల పోరాటంలో అలుపెరుగని శ్రామికులు జర్నలిస్టులని, సమాజ సేవలో మీడియా పాత్ర అనిర్వచనీయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి అన్నారు. రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ జేఏసీ కార్యాలయంలో జర్నలిస్టులతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల ప్రెస్ క్లబ్ జేఏసీ నూతన కమిటీ సభ్యులను ఆమె ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం తమ కలంతో గన్ను లాగా ఎక్కుపెట్టి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఏకైక కలం వీరులు జర్నలిస్టులని, వారి సేవలు అభినందనీయం అన్నారు. కరోనా కష్టకాలంలోనూ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని, తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి, ప్రజా శ్రేయస్సు కోసం అధికారులను, ప్రభుత్వాన్ని అప్రమత్తం చేస్తూ పోరాడిన యోధులు జర్నలిస్టులను ఆమె అన్నారు. పార్టీలకతీతంగా పాత్రికేయ పరస్పర సహకారంతో నడిచినప్పుడే సమాజ శ్రేయస్సు కలుగుతుందని ఆమె అన్నారు. మండల పాత్రికేయుల సహకారం తమపై ఎల్లప్పుడూ ఉండాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఎంపీ అరవిందు దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు వాసవి రవి, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్, కోశాధికారి మచ్చ శేఖర్, ఉపాధ్యక్షులు చింతకుంట సాయికుమార్, సాంస్కృతిక కార్యదర్శి పెద్దండి ముత్యపు రాజు రెడ్డి, నిజనిర్ధారణ కమిటీ సభ్యులు సింగిడి శంకరయ్య, రసూల్, శ్యాంసుందర్, పాత్రికేయులు లింబాద్రిగౌడ్, ప్రవీణ్, జితేందర్, మహేష్, బీజేపీ పట్టణ అధ్యక్షులు కల్లెడ ధర్మపురి, సీనియర్ నాయకులు కురుమ మల్లారెడ్డి, కుంబోజి రవి, సామల్ల సతీష్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలంతో ఎస్ఆర్ఎస్పి నీరు విడుదల

**ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్**
**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు**



బీరుపూర్, ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి): బీరుపూర్ మండల గ్రామాలకు చెందిన రైతన్నలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలంతో ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సహకారంతో రైతన్నలకు సాగునీరు విడుదల చెపిచ్చినందుకు మండల వాసులు కృతజ్ఞతలు తెలిపారు. బీరుపూర్ ఎంపీపీ మసర్తి రమేష్ మాట్లాడుతూ రైతన్నలను దృష్టిలో పెట్టుకుని ఏ ఒక్క రైతన్న నష్టపోకుండ రైతన్ననే లక్షాధికారిని చేయడమే లక్ష్యంగా పెట్టుకుని తక్షణమే ఎసారెస్పీ నీరును విడుదల చేయడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారని రమేష్ తెలిపారు.

# అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**జూన్ 10 నాటికి మౌలిక వసతుల కల్పన పనులు పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా పని చేయాలి**
**ప్రతి ప్రభుత్వ పాఠశాల సంపూర్ణ నమూనా రూపోందించాలి**
**అమ్మ ఆదర్శ కమిటీలకు ప్రత్యేక బ్యాంకు ఖాతాలు ప్రారంభించాలి**
**అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాల అభివృద్ధి పనులపై మహిళా సంఘాలు,సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన కలెక్టర్**

పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజా జ్యోతి), ఏప్రిల్ -02: ప్రభుత్వ పాఠశాల పరిస్థితులను మెరుగుపరచడానికి పిల్లలకు మెరుగైన విద్య అందించడానికి అమ్మ ఆదర్శ కమిటీలు సకాలంలో పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాల అభివృద్ధి పనులపై మహిళా సంఘాలు సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను స్థానిక మహిళా సంఘాలకు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఇకపై అమ్మ ఆదర్శ కమిటీలు పాఠశాలల నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తాయని, ప్రధానోపాధ్యాయులు , స్థానిక గా మహిళా సంఘం సభ్యులు కలిసి అమ్మ ఆదర్శ కమిటీలుగా రూపొందించామని అన్నారు. ప్రతి పాఠశాలలో ఉన్న ప్రతి తరగతికి ముగ్గురు సభ్యులను ఎంపిక చేసి ఆదర్శ మహిళ కమిటీలో చోటు కల్పించడం జరుగుతుందని, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలికి, ప్రధానోపాధ్యాయులకు జాయింట్ చెక్ పవర్ తో అమ్మ ఆదర్శ కమిటీలు ప్రత్యేక బ్యాంకు ఖాతాను వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పనకు నిర్ణయం తీసుకున్నమని, పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే తప్పనిసరిగా బాలికల టాయిలెట్లు, బాలుర టాయిలెట్లు, త్రాగు నీటి సరఫరా , తరగతి గదిలో ఉన్న మైనర్ రిపేర్లను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను సంబంధిత అమ్మ ఆదర్శ కమిటీలు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులను గుర్తించాలని, వాటికి ప్రతిపాదనలు రూపొందించి జూన్ 10 నాటికి మౌలిక వస్తువుల కల్పన పనులు పూర్తయ్యే విధంగా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాల యొక్క నమూనాను ముందస్తుగా ఒక కాగితం పై రూపొందించుకోవాలని, పాఠశాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని, పాఠశాలలో ఉన్న ఓపెన్ గ్రౌండ్, ఆట స్థలాలు డిస్ట్రబ్ చేయకుండా నూతన భవనాల నిర్మాణం ప్రణాళిక ఉండాలని కలెక్టర్ సూచించారు. మహిళా సంఘాలు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి పాఠశాల అభివృద్ధి పనులు నాణ్యతతో జరిగేలా చూడాలని, ఒక పాఠశాల నిర్మాణ పనులను అధికారులు పూర్తి చేసి మహిళా సంఘాలకు డెమో లా వివరిస్తారని కలెక్టర్ తెలిపారు. మన పిల్లలు చదువుకునే పాఠశాలలో అత్యంత శ్రద్ధ వహించి మౌలిక వస్తువుల కల్పన పనులు సకాలంలో పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ కోరారు. అమ్మ ఆదర్శ కమిటీల వద్ద 25 వేల రూపాయల నిధులు అందుబాటులో ఉంటాయని, వీటిని ఎటువంటి అనుమతి లేకుండా పాఠశాల కోసం ఖర్చు చేయవచ్చని, 25 వేల నుంచి లక్ష రూపాయలు ఖర్చు పనులను స్థానిక ఎంపిడిఓ, లక్షకు పైగా ఖర్చుతో కూడుకున్న పనులను జిల్లా స్థాయిలో పర్యవేక్షిస్తారని కలెక్టర్ తెలిపారు. పాఠశాల అభివృద్ధి , మౌలిక వసతుల కల్పనకు సంబంధించి నిధులకు ఎటువంటి కొరత లేదని, పనులు జరిగిన వెంటనే సంబంధిత బిల్లులను జిల్లా స్థాయిలో క్లియర్ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు యూనిఫామ్ సైతం మహిళా సంఘాలలో టైలరింగ్ ప్రావీణ్యం ఉన్న వారిచే కుట్టించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డీ. మాధవి, జిల్లా పంచాయతీ అధికారి ఆశలత, డిఆర్డిఓ రవీందర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సిఐను మర్యాద పూర్వకంగా కలిసిన దళిత సంఘాల నాయకులు

కొడిమ్యాల,ఏప్రిల్ 02,(ప్రజాజ్యోతి):మల్యాల నూతన సిఐ నీలం రవి ని మంగళవారం కొడిమ్యాల మండల దళిత సంఘాల నాయకులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించారు.ఎలగుర్తి రవీందర్,పర్లపల్లి ప్రభుదాస్,నెరేళ్ల మహేష్,బోనగిరి లక్ష్మి నర్సయ్య,నరేందర్ పాల్గొన్నారు.

## అర్థశాస్త్రంలో డాక్టరేట్ పొందిన అధ్యాపకునికి సత్కారం

మంథని రూరల్, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) : మంథని మండలం మల్లెపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర అధ్యాపకుడు ఆడేపు లక్ష్మీనారాయణ కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ సురేష్ లాల్ పర్యవేక్షణలో గల్ఫ్ మైగ్రేషన్ అండ్ ట్రాన్స్ఫర్మేషన్ ఆఫ్ రూరల్ ఎకానమీ ద కేస్ ఆఫ్ తెలంగాణ రీజియన్ అనే అంశంపై డాక్టరేట్ పొందిన సందర్భంగా కళాశాల అధ్యాపకులు, పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో మెమెంట్ అందజేసి శాలువా తో ఘనంగా సన్మానించారు. మార్చి 23 న కళాశాలలో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమంలో సాంస్కృతిక అంశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహంగా కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు కొండల మారుతి ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి శాలువాలతో సత్కరించడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపల్ ఎండి తాహిర్ హుస్సేన్ పేర్కొన్నారు. విద్యార్థిని విద్యార్థులు అందరూ చదువుతోపాటు సాంస్కృతిక అంశాలలో కూడా రాణించాలని ఆయన కోరారు. విద్యార్థులలో నిగూఢంగా ఉన్న కలలను ప్రోత్సహించడానికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని కొండల మారుతి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కోఆర్డినేటర్ కృష్ణ, అకాడమిక్ కోఆర్డినేటర్ పరిషయ్య, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, గ్రంథ పాలకులు డాక్టర్. భరత్, అధ్యాపకులు సతీష్, అమర్నాథ్, ముకుందము, మానస, రజిత, బోధనేతర సిబ్బంది శ్రీనివాస్, రాజు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# కరీంనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగురవేయాలి

**బండి సంజయ్ కి భాష పరిజ్ఞానం లేదు,గడిచిన ఐదేళ్లలో ఐదు కొత్తల నిధులు తీసుకురాలే**
**బిఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్**



నరావుపేట ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం సుద్దాల కనగర్తి నిమ్మపల్లి బావుసాయిపేట మర్రిమడ్ల ఎగ్లాస్పూర్ గ్రామాల బిఆర్ఎస్ నాయకులతో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం 500/-లకు సిలిండర్, మహిళలకు2500/-ల సాయం,కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం, రైతుభరోసా ద్వారా ₹15000/- వంటి హామీలు ఇచ్చారని.ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజులు దాటినా కూడా అమలు చేయలేదన్నారు.తెలంగాణ రాక ముందు నీళ్లు, విద్యుత్ కోసం రైతులు ఇబ్బంది పడేవారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక 7778 మెగావాట్లు ఉన్న విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 26వేలకు పెంచడం జరిగిందన్నారు.ఈ ఏడాది డిసెంబర్ వరకు సీఎం రేవంత్ రెడ్డి 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని.. ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ ఖాళీలను గుర్తించి ,ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనం వల్లనే ఇప్పుడు సాగునీళ్లు లేక పంటలు ఎండుతున్నాయని.మేడిగడ్డ బ్యారేజ్ కుంగిన ఫిల్లర్ల వద్ద కాఫర్ డ్యాం నిర్మాణం చేసి ఉంటే ఇయ్యాల పంటలు నీళ్లు లేక ఎండిపోయే పరిస్థితి. వచ్చేది కాదన్నారు. కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ కు భాషా పరిజ్ఞానం లేదని గడిచిన ఐదేళ్లలో ఐదు కొత్తల నిధులు తీసుకురాలేదని , బండి సంజయ్ గుడి తేలేదు బడి తేలేదని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని, బీఆర్ఎస్ కార్యకర్తలందరికి పార్టీ అండగా ఉంటుందని,కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా ఆదుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ రెడ్డి, వేములవాడ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి చల్మేడ లక్ష్మీ నర్సింహరావు, ఎంపీపీ చంద్రయ్య గౌడ్,పాక్స్ చైర్మన్లు సంకినేని రామ్మోహన్ రావు, బండ నర్సయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ ప్రభాకర్ రావు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ఈటలపై ఎస్సీ నేషనల్ కమిషన్ లో ఫిర్యాదు

**దళిత నేత తిప్పారపు సంపత్ పై ఈటల అనుచరుల దాడి**
**కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత బక్క జెడ్సన్**

సైదాపూర్, ఏప్రిల్2( ప్రజా జ్యోతి): హైదరాబాద్ లోని ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాతున్న హుజురాబాద్ ఈటల రాజేందర్ దళిత బాధితుల సంఘం నాయకులు దళిత నేత తిప్పారపు సంపత్ పై మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి మాజీ మంత్రి ఈటల రాజేందర్ అనుచరులు 20మంది వచ్చి దాడి చేయుటపై మండిపడ్డ బక్క జెడ్సన్ కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత మంగళవారం ఈటల రాజేందర్ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని ఎస్సీ నేషనల్ కమిషన్ లో పిర్యాదు చేసినట్లు తెలిపారు.. ఈ సందర్భంగా బక్క జెడ్సన్ కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత మాట్లాడుతూ ఈటల రాజేందర్ చేసిన అన్యాయాలపై అక్రమాలపై దళితులపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెట్టిన విషయాలను తెలియజేస్తూ ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తిప్పారపు సంపత్ ఇతర నాయకులపై,విలేకరుల పై ఈటల రాజేందర్ అనుచరులు 20 మంది వచ్చి వారిపై దాడులు చేయడం భావ ప్రకటన హక్కును కాల ద్రోచడమే అని మండిపడ్డారు.. ఈటల రాజేందర్ ని ఇలాగే వదిలిపెడితే గతంలో చేసిన విధంగానే భూకబ్జాలతో పాటు దళితులను ఇబ్బంది పెడుతూ తన



అధికార వ్యామోహంతో ఎంతటి ఇబ్బందులకు అయిన గురి చేస్తారని వెంటనే ఈటల రాజేందర్ పై ఎస్సీ ఎస్టీ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి చట్టప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకలు

హుజూరాబాద్ / ప్రజాజ్యోతి : హుజూరాబాద్ పట్టణంలో సోమవారం సర్దార్ సర్వాయిపాపన్నగౌడ వర్ధంతి వేడుకలను సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా సైదాపూర్ క్రాస్ రోడ్డులోని సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్ళపెల్లి రమేష్ గౌడ్ మాట్లాడుతూ...బడుగు బలహీన వర్గాల కొ సం సర్వాయి పాపన్న చేసిన పోరాటం మరువలేనిదన్నారు. పేద కుటుంబంలో పుట్టి దేశం గర్వించదగ్గ వ్యక్తిగా పేరు



ప్రతిష్ఠలు సంపాదించారని కొనియాడారు. సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు చింత శ్రీనివాస్, భీమగోని సురేష్, గౌడ సంఘం నాయకులు పంజాల రాంశంకర్ గౌడ్, కమలాకర్ గౌడ్, పెరుమాండ్ల సదానందం, బొనగాని కుమార్, ఎల్లయ్య, కెక్కర్ల సారయ్య, పంజాల శ్రీధర్, అనపురం తిరుపతి, దాసరి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ రక్షణ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

కాల్వ శ్రీరాంపూర్ ,( ప్రజా జ్యోతి), ఏప్రిల్ 2: కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో మాల మహానాడు ఆధ్వర్యంలో రాజ్యాంగ రక్షణ యాత్ర పోస్టర్ను మంగళవారం రోజున మాల మహానాడు నాయకులు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి ఐదున పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రాజ్యాంగ రక్షణ యాత్ర కార్యక్రమం ఉన్నట్లు వారు పేర్కొన్నారు మార్చి 8న రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ముగింపు సభఉందన్నారు ఈ కార్యక్రమాలకు ఎస్సీ బీసీ మైనార్టీ కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల వారుహాజరై కార్యక్రమాలను జయప్రదం చేయాలని వారు సూచించారు రాజ్యాంగ రక్షణబాధ్యత అందరిపై ఉందన్నారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల కన్వీనర్ కాసర్ల సాంబశివరావు శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ మాల మహానాడు నాయకులు బందెల శ్రీనివాస్ దాసరి రమేష్ చెవుల రాజమల్లు మాదాసి చందర్ నక్క రమేష్ దూస కుమార్ మర్రి రాజనర్సు దాసరి రాజయ్య దుస్స రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా ముగిసిన మండల సర్వసభ్య సమావేశం



సుల్తానాబాద్ ఏప్రిల్ 2( ప్రజా జ్యోతి) మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వ సభ్య సమావేశం మంగళవారం ప్రశాంతంగా ముగిసాయి ఎంపీపీ బాలాజీ రావు ఎంపీడీవో దివ్య దర్శన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించగా మండలంలోని సమస్యలపై పలువురు ఎంపీటీసీలు గ్రామంలో ఉన్న సమస్యలను లేవనెత్తారు ఎంపీటీసీ మండల రమేష్ నారాయణపూర్ గ్రామంలో తాగునీరు సమస్యలపై చేతికొచ్చిన పంట చేయి దటి పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వ్యవసాయానికి చివరి ఆయకట్టవరకూ నీరు అందించాలని అధికారులను కోరారు అలాగే అర్హులైన కుటుంబాలకు గృహజ్యోతి పథకం గ్రామంలో పూర్తిస్థాయిలో అమలయ్యే విధంగా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు పలువురు ఎంపీటీసీలు వివిధ సమస్యలపై ప్రస్తావించగా సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మినపల స్వరూప ప్రకాష్ రావు వివిధ శాఖల అధికారులు పలువురు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

కోనరావుపేట ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గొల్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు చిగుర్ల సత్తయ్య ఇటీవలే గుండెపోటుతో మృతిచెందగా కరీంనగర్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



# రేషన్ అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

**జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్**



పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజా జ్యోతి), ఏప్రిల్ -02: రేషన్ బియ్యం అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ ఓదెల మండలంలోని రేషన్ దుకాణాలను ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. రేషన్ షాప్ నంబర్ 20ని తనిఖీ చేసినప్పుడు 4.50 క్వింటాళ్ల రేషన్ బియ్యం నిల్వలలో తేడా ఉన్నట్టు గుర్తించి , ఈ రేషన్ బియ్యం నల్ల బజారుకు తరలించినట్టుగా భావించి తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు 2016 ప్రకారం కేసు రిజిస్టర్ చేసి కలెక్టర్ కు నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి మాట్లాడుతూ ఎవరైనా రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ తనిఖీలలో సంబంధిత అధికారులు తదితరులు జిల్లా పౌర సరఫరాల అధికారి వెంట ఉన్నారు.

### నిఖిల్ భారత్ కాన్వెంట్ స్కూల్ యాజమాన్యం

# విద్యార్థులను ఇబ్బందుల పాలు చేయటం అమానుషం



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి) : నిఖిల్ భారత్ కాన్వెంట్ స్కూల్ యాజమాన్యం ఫిజుల పేరుట విద్యార్థులను ఇబ్బందులు పాలు చేయడం అమానుషమని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పోతు సత్యనారాయణ అన్నారు.మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత రెండు రోజులు గా నిరుపేదల కుంటుబాలకు చెందిన సహస్ర, హరిరోషన్ లను పీజులు చెల్లించడం లేదని ఏండాలు తీవ్రంగా ఉన్నాయని తెలిసికూడా ఏండాలో పిల్లల్ని రోజు వారిగా నిల్చోబెట్టి అటు ఆరోగ్య పరంగా తోటి విద్యార్థుల ముందు అవమానపరుస్తూ, మానసికంగా గురి చేస్తూ ఇబ్బందుల పాలు చేయడం శోచనీయమన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు మానసికంగా కాపాడవలసిన స్కూల్ యాజమాన్యం ఇలా పిల్లలను ఫీజుల కోసం ఇంత ఇబ్బందులకు గురి చేయడం దారుణమాన్నారు. నిఖిల్ భారత్ స్కూల్ గుర్తింపు రద్దు చేసిసంబంధిత యాజమాన్యం పై చైల్డ్ యాక్టు ప్రకారం యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేయాలనీ విద్య శాఖ మంత్రి, జిల్లా కలక్టర్, సంబంధిత డిఈఓ ను బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పోతు సత్యనారాయణ బీసీ మండల కార్యదర్శులు ఎం శిరీష్ ఎస్ మల్లేష్, బీసీ నియోజకవర్గం కార్యకర్తలు యు ప్రణీత్ లతోపాటు బీసీ నియోజకవర్గం కార్యకర్తలు కోరారు.

# ఘనంగా సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకలు



హుజూరాబాద్ / ప్రజాజ్యోతి : హుజూరాబాద్ పట్టణంలో మంగళవారం సర్ధార్ సర్వాయిపాపన్నగౌడ వర్ధంతి వేడుకలను సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా సైదాపూర్ క్రాస్ రోడ్డులోని సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్ళపెల్లి రమేష్ గౌడ్ మాట్లాడుతూ...బడుగు బలహీన వర్గాల కొ సం సర్వాయి పాపన్న చేసిన పోరాటం మరువలేనిదన్నారు. పేద కుటుంబంలో పుట్టి దేశం గర్వించదగ్గ వ్యక్తిగా పేరు ప్రతిష్ఠలు సంపాదించారని కొనియాడారు. సర్వాయి పాపన్న పోరాట స్పూర్తిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు చింత శ్రీనివాస్, భీమగోని సురేష్, గౌడ సంఘం నాయకులు పంజాల రాంశంకర్ గౌడ్, కమలాకర్ గౌడ్, పెరుమాండ్ల సదానందం, బొనగాని కుమార్, ఎల్లయ్య, కెక్కర్ల సారయ్య, పంజాల శ్రీధర్, అనపురం తిరుపతి, దాసరి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

### ప్రైవేటు పాఠశాలల్లో

# ఫీజుల దోపిడీని అరికట్టాలి

**మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన ఏబీవీపీ నాయకులు**



మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి) : మెట్ పల్లి పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ మెట్ పల్లి నగర శాఖ కార్యదర్శి కాసిపాక అరవింద్ మాట్లా డుతూ మెట్ పల్లిలోని కొన్ని ప్రైవేటు పాఠశాలలు విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మానసికంగా వేధిస్తూ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. అలాంటి విద్యాసంస్థలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ సంయుక్త కార్యదర్శి అభి వెంకట్, కార్యవర్గ సభ్యులు జావేద్, శ్రీవంశీ, సాయిరాం, రంజిత్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి విద్యార్థి మృతి



జగిత్యాల రూరల్, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి) : జగిత్యాల అర్బన్ మండలం మోతే చెరువులో ఈతకు వెళ్లిన విద్యార్థి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. స్థానికులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... జగిత్యాల పట్టణంలోని నాగేంద్రనగర్ కు చెందిన ఉమా మహేష్ (16) అను విద్యార్థి తనతో పాటు మరో ఆరుగురు స్నేహితులతో కలిసి జగిత్యాల అర్బన్ మండలం మోతే చెరువులో ఈతకు వెళ్ళాడు. ప్రమాదవశాత్తు చెరువులో మునిగిపోయాడు. విషయాన్ని అక్కడే ఉన్న స్థానికు లు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మత్స్య కార్మికుల సహకారంతో ఆ విద్యార్థి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతికి గల కారణాలపై పోలీసులు పరిశీలన జరుపుతున్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు పరిశీలన జరుపుతున్నారు. కాగా ఈతకు వెళ్లి విద్యార్థి మృతి చెందడంతో జగిత్యాల పట్టణంలోని నాగేంద్ర నగర్ లో విషాదం నెలకొంది.

# ఘనంగా సర్వాయి పాపన్న వర్ధంతి

శంకరపట్నం, ఏప్రిల్ 2(ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలను కేశవపట్నం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం మండల అధ్యక్షుడు బొంగోని అభిలాష్ మాట్లాడారు. ఢిల్లీ మొగల్ చక్రవర్తిని గడగడలాడించిన ధైర్యశాలి, పీడిత బహుజన వర్గాల పోరాటయోధుడు, గోల్కొండ కోటపై బహుజన జెండా ఎగురవేసి మొదటి బహుజన చక్రవర్తిగా రాజ్యాన్ని పాలించిన సర్వాయి పాపన్న అని కీర్తించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు తాడిచర్ల తిరుపతి, జక్కని సంజయ్ కుమార్, మాజీ ఎంపీటీసీ బంగోని తిరుపతి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గజ్జెల్లి హనుమంతు, గౌడ సంఘం ఉపాధ్యక్షుడు గుడిశాల ఎల్లయ్య గౌడ్, బొంగోని శ్రీనివాస్ గౌడ్, గుర్రం శ్రీకాంత్ గౌడ్, గొడిశాల ప్రవీణ్ కుమార్ గౌడ్, తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్, గుర్రం శ్రీనివాస్ గౌడ్, గొడిశాల శ్రీకాంత్ గౌడ్ సంఘం నాయకులు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



